AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

Cir.No.24/2021/SP/TS

Date: 12-04-2021

## ఆరాధన దినోత్సవం నాడు దేశ వ్యాప్తంగా అందరం కలిసి చేయు సాధన కార్యక్రమ వివరములు వెల్లడి చేసిన అఖిల భారత అధ్యక్షులు :

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు,

ఆత్మీయ సాయిరాం!

మరొక్కసారి మన ప్రియతమ భగవానునితో ప్రేమ పూర్వకంగా, కృతజ్ఞతగా అనుసంధానం అవాల్సిన రోజు వచ్చింది.

ఈ నెల రోజులు పాటు మనందరం ఆరాధనా మాసాన్ని 'ఇచ్చుట - క్షమించుట' అన్న ప్రధాన సూత్రంతో ప్రతి రోజూ ఒక ఆధ్యాత్మిక పాఠాన్ని భక్తి శ్రద్ధలతో అభ్యాసం చేస్తూ, 24 ఏప్రిల్ 2021 ఆరాధనా దినోత్సవం నాడు స్వామి వారి దివ్య పాద పద్మాల చెంత సమర్పించుటకు సిద్ధమయ్యాం.

మనలో వచ్చిన స్వీయ పరివర్తనను స్వామి వారికి నివేదిద్దాం.

స్వామి వారు ఆచరణకు ఇచ్చు ప్రాధాన్యత మనకు తెలుసు కనుక, ప్రతి సంవత్సరం ఈ నెల రోజులు స్వామి వారి అనుగ్రహం పొందుటకు ప్రత్యేక సాధనలు చేస్తూ వస్తున్నాం.

మనందరం (ప్రతి ఒక్కరం) ఆరాధనా దినోత్సవం, 24 ఏప్రిల్ 2021 నాడు దీనికి అనుబంధంగా ఇవ్వబడిన కార్యక్రమం ప్రకారం దేశ వ్యాప్తంగా ఉదయం 6 గంటలకు సామూహిక ప్రార్థనలు చేసి, భగవానునికి కృతజ్ఞతలు తెలియచేసి, మన, మన కుటుంబ క్షేమంతో బాటు, సమస్త

లోకాలను ముఖ్యంగా ఇప్పుడున్న విపత్కర పరిస్థితి నుండి మానవాళిని రక్షించి ఆశీర్వదించమని మనస్ఫూర్తిగా ప్రార్థిద్దాం. సామూహిక ప్రార్థనలు, అందరం కలిసి ఒకే లక్ష్యంతో ( సమస్త మానవాళి క్షేమాన్ని ఆశిస్తూ) చేసే ప్రార్థనలు స్వామి వారికి అత్యంత ప్రియమైనవని మనందరికీ తెలుసు.

మీ మీ రాష్ట్రాల్లో/జిల్లాల్లో/సమితిలో అందరూ పాల్గొనేలా ప్రోత్సహించండి.

ఇంతేకాక ప్రశాంతి నిలయం నుండి ప్రసారమగు కార్యక్రమాల్లో కూడా మనందరం ఆనందంగా పాల్గొందాం. సాయంకాలం చిట్ట చివరి కార్యక్రమం వరకు అందరం కలిసి పాల్గొని మన భక్తి ప్రపత్తులను, కృతజ్ఞతలను స్వామి వారికి సమర్పిద్దాం.

అందరితో ఈ విషయాన్ని పంచుకొని, అందరూ తప్పకుండా పాల్గొనేలా ప్రోత్సహించండి.

జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులకు ముఖ్య గమనిక : ఈ కార్యక్రమ వివరములను అన్ని సమితి/ భజన మండలిలకు పంపి, అందరూ తప్పక పాల్గొనేలా ప్రోత్సహించండి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్